మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

ఏప్రిల్, 2024 సంపుటి 13 , సంచిక 11

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc



ASBL LOFT

TS RERA: P02400006761








# EVERYDAY LIVING MADE EASY

A NEIGHBOURHOOD EFFORTLESSLY CONNECTED WITH REST OF THE CITY

ASBL LOFT

STARTING AT
₹1.86 Cr

## Nearby Hospitals

- CONTINENTAL HOSPITAL
- LANDMARK HOSPITAL
- HIMAGIRI HOSPITAL
- OMEGA MULTI-SPECIALITY HOSPITAL
- AND MANY MORE




20+
IT Parks

8+
International Schools

11+
Entertainment Zones

| 5 mins from | 10 mins from | 15 mins from | 30 mins from |
| --- | --- | --- | --- |
| ORR, ISB Road & Wipro Circle | Hitec City | Raidurg Metro Station | Airport |

080 471 09111

https://asbl.in/loft TS RERA: P02400006761

ASBL LOFT
TS RERA: P02400006761

మహా సిటీ
# నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's
ఏప్రిల్, 2024 సంపుటి 13 , సంచిక 11
www.namastenri.net
North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

OM SRI RAM JAI RAM JAI JAI RAM.
WISH YOU BE ACCOMPANIED WITH AUSPICIOUSNESS & BLESSINGS OF Ram Navami.



లోక్‌సభ ఎన్నికల్లో గెలుపుపైనే బిజెపి దృష్టి 9వ పేజీలో...



'పాంచ్ న్యాయ్.. పచ్చీస్ గ్యారంటీ' పేరుతో కాంగ్రెస్ మేనిఫెస్టో రిలీజ్ 9వ పేజీలో...




ఆటా మహాసభలను విజయవంతం చేయండి... 14వ పేజీలో...




నాట్స్ తెలుగువేడుకలు విజయవంతం 16వ పేజీలో...




టీటీఏ హెూలీ వేడుకలు 12వ పేజీలో...



విశ్వంభర...చిరుకు మరో హిట్ తెస్తుందా? 18వ పేజీలో...



మరిచిపోలేని పాత్రలు...మృణాల్ ఠాకూర్ 18వ పేజీలో...


Praneeth
GROUP
Trust Inbuilt
Praneeth GROUP
16
Years of
Trust Inbuilt
Praneeth PBR-PRANAV
IXORA
Address of the Elite
Project Highlights
2, 2.5, 3 & 3.5 BHK ULTRA LUXURIOUS APARTMENTS
8.31 Acres
4 Towers
1504 Units
4C+G+37 Floors
1305-3130 Sft
JNTU HYDERNAGAR
Praneeth PRANAV
SOLITAIRE
Project Highlights
2 & 3 BHK PREMIUM HIGH-RISE APARTMENTS
4.5 Acres
4 Towers
1157-2412 Sft
G+14 Floors
668 Units
BACHUPALLY
Praneeth PRANAV
GROVE PARK
A joint venture with
TRENDSET - VASAVI
Project Highlights
Spanish Model Triplex Villas
70+ Acres
884 Units
167-345 Sq. Yds
2176-4566 Sft
GAGILLAPUR
80999 73973
www.praneeth.com




3 CLUBHOUSES AT 3 DIFFERENT LEVELS - 1 LAKH SQ.FT.

| THE WHITE GLOVES | UP & ABOVE | THOUSANDS OF STARS |
|---|---|---|
| GROUND - 6TH FLOOR | 14TH - 16TH FLOOR | 47TH - 48TH FLOOR |

Also Available In

2,888 Sq. Ft. to 4,777 Sq. Ft. | Limited Edition : 10,111 Sq. Ft. & 11,333 Sq. Ft. - Level 38th-56th

**Experience Center :** Plot 1, Golden Mile, Kokapet, Hyderabad - 500 075, Telangana

**Corporate Office :** 1st Floor, K.V. Towers, Jubilee Enclave, Hitech City, Hyderabad - 500 081, Telangana

+91 63 09 03 03 03 | info@thetrilight.com | Follow us on: /thetrilight

A PROJECT BY
Dé BLUE OAK CONSTRUCTIONS
MANGATRAM DEVELOPERS
TATA PROJECTS P.M.C

Disclaimer: This is purely a conceptual presentation and not a legal offering. The promoters reserve the right to make the changes in design, elevations, specifications, sizes and plans as deemed fit.

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:13 April: 2024 Issue:11

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


# లోక్‌సభ ఎన్నికల్లో పోటీ పడుతున్న సినీనటీనటులు

## నవనీత్ రాణా, హేమమాలిని, సురేష్ గోపి, రాధికా శరత్‌కుమార్, కంగనా రనౌత్, అరుణ్ గోవిల్, స్మృతి ఇరానీ

ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో పలువురు సినీ ప్రముఖులు పోటీ పడుతున్నారు. గతంలో కూడా చాలామంది హీరో, హీరోయి-న్‌లు పోటీపడినప్పటికీ ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ఎక్కువమంది బిజెపి తరపున పోటీ చేస్తుండటం విశేషం. దానికితోడు చాలామంది హీరో, హీరోయిన్‌లకు ఈ పోటీలు ప్రతిష్టాత్మకంగా మారాయి. సీనియర్ నటి రాధిక కూడా ప్రస్తుత ఎన్నికల్లో బిజెపి తరపున తమిళనాడు నుంచి పోటీ చేస్తున్నారు. తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో వందలాది సినిమాల్లో నటించిన రాధిక, దక్షిణాదిన తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రముఖ నటుడు శరత్ కుమార్‌ను వివాహం చేసుకున్న ఆమె, రడాన్ మీడియా వర్క్స్ ను ప్రారంభించి నిర్మాత అవతారం ఎత్తారు. రాజకీయంగానూ తమిళనాట డిఎంకె, ఎఐఎడిఎంకె పార్టీల్లో పనిచేశారు. గతంలో శరత్‌కుమార్ ఆల్ ఇండియా సమత్వ మక్కల్ కచ్చి పార్టీని ఏర్పాటు చేసినప్పటికీ ఇటీవల బీజేపీలో విలీనం చేశారు. తాజాగా తన భార్య రాధికను తమిళనాడులోని విరుధ్‌నగర్ బరిలో బీజేపీ తరపున పోటీకి నిలిపారు.

బాలీవుడ్‌లోనూ పెద్దసంఖ్యలో నటీనటులు రాజకీయాల్లో రాణిస్తున్నారు. వందలాది చిత్రాల్లో నటించి, బాలీవుడ్ ప్రేక్షకులను అలరించిన సీనియర్ నటుడు శత్రుఘన్ సిన్హా ప్రస్తుతం బంగాల్‌లోని అసన్‌సోల్ నియోజకవర్గం నుంచి తృణమూల్ కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్నారు.

అలనాటి మేటి నటి, దర్శకురాలు, నిర్మాత కూడా అయిన



హేమమాలిని బీజేపీలో చాలాకాలంగా పనిచేస్తున్నారు. 2014 నుంచి ఉత్తర్‌ప్రదేశ్‌లోని మధుర ఎంపీగా గెలుస్తున్న ఆమె, తాజా ఎన్నికల్లోనూ అక్కడి నుంచే పోటీ చేస్తున్నారు. 1999లో సీనియర్ నటుడు వినోద్ ఖన్నా పంజాబ్‌లోని గురుదాస్‌పుర్‌లో బీజేపీ తరఫున పోటీచేయగా ఆయన గెలుపు కోసం హేమమాలిని ప్రచారం చేశారు. 2003 నుంచి 2009 వరకూ బీజేపీ క్రియాశీలక నేతగా ఉన్న హేమమాలిని 2011లో రాజ్యసభకు నామినేట్ అయ్యారు. సీనియర్ బాలీవుడ్ నటుడు గోవింద మరోసారి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. గతంలో కాంగ్రెస్‌లో పనిచేసిన ఆయన, 2004-2009 మధ్య లోక్‌సభ సభ్యుడిగా ఉన్నారు. తర్వాతరాజకీయాలకు దూరంగా ఉన్న గోవింద ఇటీవల శివసేన శిందే వర్గంలో చేరారు. తాజా ఎన్నికల్లో వాయవ్య ముంబయి స్థానం నుంచి పోటీ చేయనున్నారు. 1980వ దశకంలో దూరదర్శన్‌లో ప్రసారమైన రామాయణం ధారావాహికలో రాముడి పాత్రధారిగా సుపరిచితమైన అరుణ్ గోవిల్ కూడా ఈసారి ఎన్నికల బరిలోకి దిగారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని మేరఠ్ నుంచి బీజేపీ తరఫున పోటీచేస్తున్నారు. బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్ ఈ సారి సార్వత్రిక ఎన్నికల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కొద్దికాలంగా బీజేపీ మద్దతుదారుగా ఉన్న ఆమె, ఇటీవల అధికారికంగా ఆ పార్టీలో చేరి హిమాచల్‌ప్రదేశ్‌లోని మండి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. హిందీ, తమిళ్, తెలుగులో అనేక చిత్రాల్లో నటించిన కంగనా రనౌత్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు.

మరో బాలీవుడ్ నటి నవనీత్ రాణా కూడా ఈ ఎన్నికల్లో అధికార బిజెపి తరపున పోటీ చేస్తున్నారు. మరో నటి స్మృతి ఇరానీ కూడా బిజెపిలో క్రియాశీలకంగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో కూడా ఆమె కూడా పోటీ చేస్తున్నారు.







SATTVA
LAKERIDGE
Neopolis, Kokapet
SATTVA
TRUST, IT'S WHAT WE BUILD.
A LANDING WHERE
BIGGEST ASPIRATIONS
TAKE OFF.
TRUSTED
by NRIs
3, 4, 5 BHK
Luxury Residences
2100 - 5500
Sft.
2.4 CR*
onwards
ACT AHEAD +91-73381 77799
Come Ahead
This is not an offer, an invitation to offer and/or commitment of any nature. This contains artistic impressions and stock images for illustrative purpose and no warranty is expressly or impliedly given that the completed development will comply in any degree with such artist's impression as depicted. All specifications of the flat will be as per the final agreement between the parties. Recipients are advised to use their discretion in relying on the information/amenities described/shown therein.
CREDAI
HYDERABAD
A Crisil 'A' STABLE RATED COMPANY
Founding Member IGBC
An ICRA 'A' STABLE RATED COMPANY
ISO 9001, 14001 & 18001 CERTIFIED
RERA Number: P02400006230, P02400006231
Bengaluru I Hyderabad I Mumbai I Pune I Kolkata I Chennai I Goa I Coimbatore
Terms & Conditions Apply


SATTVA
LAKERIDGE
Neopolis, Kokapet
SATTVA
TRUST, IT'S WHAT WE BUILD.
AN INVESTMENT AS
AHEAD AS YOU.
The Future is Neopolis. And, It's Yours.
ORR 2 Mins
Jubilee Hills 30 Mins
Financial District Wipro Circle 10 Mins
SATTVA LAKERIDGE
RGI Airport, Shamshabad 20 Mins
Sattva Knowledge City 20 Mins
Uniquely Yours,
Truly Ahead of the Ordinary.
Exclusive Fern Tower:
• 5 BHK Residences
• 5123 - 5266 Sft.
• Two Apartments per floor
• Private Elevator
• Centralised AC
• 65,000 Sft. Clubhouse
• 12+ Indoor Amenities
• 25+ Outdoor Amenities
• Double Glazing Glass
• Floor to Ceiling Windows
• IGBC Gold Rated
Come Ahead
ACT AHEAD +91-73381 77799
This is not an offer, an invitation to offer and/or commitment of any nature. This contains artistic impressions and stock images for illustrative purpose and no warranty is expressly or impliedly given that the completed development will comply in any degree with such artist's impression as depicted. All specifications of the flat will be as per the final agreement between the parties. Recipients are advised to use their discretion in relying on the information/amenities described/shown therein.
CREDAI HYDERABAD
A Crisil 'A' STABLE RATED COMPANY
Founding Member IGBC
An ICRA 'A' STABLE RATED COMPANY
ISO 9001, 14001 & 18001 CERTIFIED
RERA Number: P02400006230, P02400006231
Bengaluru I Hyderabad I Mumbai I Pune I Kolkata I Chennai I Goa I Coimbatore

# లోక్‌సభ ఎన్నికల్లో గెలుపుపైనే బిజెపి దృష్టి



లోక్ సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో భారతీయ జనతా పార్టీ స్పీడును పెంచింది. మూడో సారి అధికారమే లక్ష్యంగా స్వయంగా ప్రధాని మోదీ రంగంలోకి దిగి ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మరోవైపు బిజెపి నాయకులు కూడా ఈసారి 400 సీట్లకుపైగా గెలుచుకోవడానికి అవసరమైన వ్యూహాలను కసరత్తులను చేస్తున్నారు. అనేక రాష్ట్రాల్లో పార్టీని విజయపథం వైపు నడిపించేందుకు ఎక్కువ సంఖ్యలో సీట్లను గెలుచుకునేందుకు వీలుగా అన్నీ రాష్ట్రాల్లోనూ ప్రచార వ్యూహాలను ముమ్మరం చేశారు. బిజెపి అధికారంలోకి రావడం ఎంత ముఖ్యమో తెలియజేసేలా వీడియోలను కూడా ప్రచారంలో భాగంగా చూపిస్తున్నారు. మోదీని మళ్లీ గెలిపించుకుందాం)' పేరుతో ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఒక స్పెషల్ వీడియోను రిలీజ్ చేసింది బీజేపీ. దాదాపు 2 నిమిషాల 12 సెకన్ల నిడివి గల ఈ వీడియోలో, ప్రధాని మోదీ ప్రభుత్వం సాధించిన ప్రధాన విజయాలను హైలైట్ చేశారు. అలాగే వివిధ రంగాల్లో భారత్ సాధించిన ప్రగతిని కళ్లకు కట్టినట్లు చూపించారు. ' మేము చేసేది నిజం.. కలలు కాదు. అందుకే మోడీని మళ్లీ ఎన్నుకుంటారు' అంటూ సాగే ఈ వీడియోలో, ఉజ్వల, డీబీటీ, ప్రతి ఇంటికి కుళాయి నీరు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, మెట్రో స్టేషన్లు, ఖేలో ఇండియా, డిజిటల్ అండ్ యూపీఐ పేమెంట్స్, స్వయం ఉపాధి రంగాలు, బాలికల విద్య, చంద్రయాన్3, ఇస్రో విజయాలు, వివిధ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలు, ఒప్పందాలు, బ్లాక్ మనీ కట్టడి, ఆత్మనిర్భర్ భారత్, యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు, జాతీయ రహదారుల నిర్మాణం.. ఇలా గత పదేళ్ల బీజేపీ ప్రభుత్వంలో భారత్ సాధించిన అభివృద్ధిని చూపించారు. సోషల్ మీడియాలో తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు.


గతంలోకన్నా ఈసారి ప్రధాని మోదీ ప్రత్యర్థులకు తన విమర్శలతో చుక్కలు చూపిస్తున్నారు. తాజాగా కాంగ్రెస్ మేనిఫెస్టోపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ముస్లిం లీగ్ తో పోల్చిన ప్రధాని మోదీ.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. “స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ముస్లిం లీగ్‌లో ఉన్న ఆలోచననే కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రతిబింబిస్తుంది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పూర్తిగా ముస్లిం లీగ్ ముద్ర ఉంది. ఈ ముస్లిం లీగ్ మ్యానిఫెస్టోలోని మిగిలిన భాగాలపై వామపక్షాలు పూర్తిగా ఆధిపత్యం చెలాయించాయి..” అంటూ విమర్శించారు.

దేశంలోని 140 కోట్ల మంది భారతీయుల కలలను బీజేపీ సాకారం చేసిందని ప్రధాని నరేంద్ర మోదీ అంటూ, యువత ఆకాంక్షలను నెరవేర్చగల ఏకైక పార్టీ బీజేపీనే అని స్పష్టం చేశారు. అభివృద్ధి, సుపరిపాలన, జాతీయ విలువల పట్ల నిబద్ధతతో భాజపా ముద్ర వేసిందని వెల్లడించారు. ఇన్నేళ్లుగా పార్టీని నిర్మించిన మహనీయుల కృషి, పోరాటాలు, త్యాగాలను స్మరించుకోవాల్సిన తరుణం ఇది అని అన్నారు. నేషన్ ఫస్ట్ అనే నినాదంతో సేవలందిస్తున్న పార్టీ బీజేపీ అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. కేంద్రంలో అయినా రాష్ట్రాల్లో అయినా మా పార్టీ సుపరిపాలనను అందిస్తోంది. మా పథకాలు, విధానాలు పేదలకు బలాన్నిచ్చాయి. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుంది. అవినీతి, బంధుప్రీతి, కులతత్వం, మతతత్వం, ఓటు బ్యాంకు రాజకీయాల నుంచి దేశాన్ని విముక్తి చేసేందుకు బీజేపీ కట్టుబడి ఉందన్నారు.

మరోవైపు సర్వేలు కూడా బిజెపి విజయాన్ని చాటి చెబుతున్నాయి. లోక్ సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ, ఆ పార్టీ మిత్రపక్షాలు ఉత్తరప్రదేశ్‌లో సత్తా చాటనున్నట్లు ఓ సర్వే తేల్చింది. యూపీలో మొత్తం 80 లోక్ సభ స్థానాలు ఉన్న సంగతి తెలిసిందే. 77 సీట్లను బీజేపీ కూటమి కైవసం చేసుకుంటుందని ఇండియా టీవీ సీఎన్ఎక్స్ ఒపీనియన్ పోల్ తెలిపింది. సమాజ్ వాదీ పార్టీ, ఇండియా కూటమి కలిసి కేవలం 3 సీట్లు మాత్రమే గెలుచుకుంటుందని పేర్కొంది.

# 'పాంచ్ న్యాయ్.. పచ్చీస్ గ్యారంటీ' పేరుతో కాంగ్రెస్ మేనిఫెస్టో రిలీజ్

**లోక్‌సభ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ సర్వశక్తులు ఒడ్డుతోంది. అందులో భాగంగా లోక్ సభ ఎన్నికలకు సంబంధించి పార్టీ మేనిఫెస్టోను రిలీజ్ చేసింది. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, జాతీయ స్థాయిలో కులగణన చేపడతామని, రిజర్వేషన్లపై 50% పరిమితిని ఎత్తేస్తామని, కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ)కి లీగల్ గ్యారంటీ ఇస్తామని ప్రకటించింది. మహాలక్ష్మి స్కీం కింద ప్రతి పేద కుటుంబంలోని పెద్ద వయసు మహిళకు ఏటా ఎలాంటి షరతులు లేకుండా రూ. లక్ష ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చింది. మేనిఫెస్టోలో 'పాంచ్ న్యాయ్.. పచ్చీస్ గ్యారంటీ' అంశానికి ప్రాధాన్యం ఇచ్చామని తెలిపింది.**




ఇందులో భాగంగా యువత, రైతులు, మహిళలు, కార్మికులు, అణగారిన వర్గాల కోసం ఒక్కో వర్గానికి 5 గ్యారంటీల చొప్పున మొత్తం 25 గ్యారంటీలను మేనిఫెస్టోలో చేర్చింది. గత పదేండ్లలో పెట్రోల్, డీజిల్ ధరలు బాగా పెరిగిన నేపథ్యంలో పెట్రో ఉత్పత్తుల ధరలను తగ్గిస్తామని పేర్కొంది. 'న్యాయ పత్రం' పేరిట రూపొందించిన ఈ 48 పేజీల మేనిఫెస్టోలో ఖర్గే, రాహుల్ గాంధీ, భారత్ జోడో న్యాయ్ యాత్రకు సంబంధించిన ఫొటోలను ముద్రించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన నిర్వహిస్తామని ఆ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించింది. కులాలు, ఉపకులాల వారీగా జనాభాను లెక్కించి, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారమే ప్రతి సంవత్సరం ఎంఎస్‌పీ ఫార్ములాను రూపొందిస్తామని పేర్కొంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర రిజర్వేషన్లన్నీ కలిపి 50 శాతానికి మించరాదని రాజ్యాంగంలో ఉన్నందున, రాజ్యాంగాన్ని సవరించి ఆ 50 శాతం పరిమితిని ఎత్తివేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఆర్థికంగా బలహీనంగా ఉన్న వారికోసం తెచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కేటగిరీలో ఎలాంటి కుల, మత వివక్ష లేకుండా అన్ని కులాలు, కమ్యూనిటీ వాళ్లకూ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో 10 శాతం కోటా కల్పిస్తామని పేర్కొంది. నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున రుణ భారంతో ఇబ్బందులు పడుతున్నారని, అందుకే ఒకేసారి విద్యారుణాలను, పెండింగ్ లో ఉన్న వడ్డీని కూడా రద్దు చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. మార్చి 15వ తేదీని కటాఫ్ గా తీసుకుని దీనిని వర్తింపచేస్తామని తెలిపింది. రద్దు చేసే విద్యారుణాల మొత్తాలను బ్యాంకులకు ప్రభుత్వమే చెల్లిస్తుందని పేర్కొంది. తాము అధికారంలోకి వస్తే దేశమంతటా ప్రభుత్వ దవాఖానల్లో యూనివర్సల్ హెల్త్ కేర్ స్కీంను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించింది. టెస్టులు, ఆపరేషన్లు, మందులతో సహా అన్ని వైద్యసేవలు ఉచితంగా అందజేస్తామని తెలిపింది. రాజస్థాన్ లో గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసినట్టుగా నగదు రహితంగా రూ. 25 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ ను అందజేస్తామని తెలిపింది. ఈ స్కీంను పెద్ద దవాఖానలతోపాటు పీహెచ్ సీలు, ఎంహెచ్ సీలు, హెల్త్ క్యాంపుల ద్వారా కూడా అమలు చేస్తామని పేర్కొంది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జమ్మూకాశ్మీర్, పుదుచ్చేరి యూటీలకు పూర్తిస్థాయి రాష్ట్ర హోదా ఇస్తామని, లడఖ్ లోని గిరిజన ప్రాంతాల హక్కుల కోసం రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ ను సవరిస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చింది.




WHERE LUXURY TOUCHES THE SKIES

NEXT TO CRICKET STADIUM - UPPAL, EAST HYDERABAD

4 MAJESTIC TOWERS 44 FLOORS | EXCLUSIVE 3 & 4 BHK COMMUNITY | 2 CLUBHOUSES 80,000 SFT OF AMENITIES | SURROUNDED BY LUSH GREENERY | 6 UNITS PER FLOOR 4 CORNER UNITS | XL BALCONY WITH STADIUM VIEW | BESIDE UPPAL CRICKET STADIUM

Visit us: NSL East Luxoria, Plot No. 6, Beside Uppal Cricket Stadium, Uppal, Hyderabad, Telangana - 500039.
www.nslinfratech.com /nslinfratech /infratechnsl /nsl-infratech

+91 96 18 60 66 77

MEMBER CREDAI HYDERABAD

DISCLAIMER: All the images shown are Artist's Impressions. Details provided are meant solely for promotional purpose only and not intended to constitute any offer or solicitation. It has no legal value in any manner. Only select apartments have the views as mentioned here.




Artist's Impression







*T&C Apply

ONLY THE VERY BEST FOR YOU

BADMINTON HALL | BANQUET HALL | SQUASH COURT | MINIPLEX | INDOOR GAMES | TENNIS COURT
GUEST ROOMS | MINI SOCCER COURT | SKATING RINK | OUTDOOR FITNESS STATION | SWIMMING POOL AND DECK

NSL INFRATECH
Creating a Better Tomorrow

Visit us: NSL East Luxoria, Plot No. 6, Beside Uppal Cricket Stadium, Uppal, Hyderabad, Telangana - 500039.
/nslinfratech /infratechnsl /nsl-infratech

+91 96 18 60 66 77

MEMBER CREDAI HYDERABAD

**DISCLAIMER:** All the images shown are Artist's Impressions. Details provided are meant solely for promotional purpose only and not intended to constitute any offer or solicitation. It has no legal value in any manner. Only select apartments have the views as mentioned here.

# వాషింగ్టన్ డీసీలో నరేన్ వర్గం తానా విజయోత్సవ సభ




జనవరి 24 లో జరిగిన తానా ఎన్నికల లో Dr. నరేన్ కొడాలి వర్గం దాదాపు అన్ని పదవులలో గెలిచిన విషయం, ఎన్నికల నిర్వహణ లో తప్పులు జరిగాయి అంటూ రెండవ వర్గం కోర్టు ని ఆశ్రయించిన సంగతి, చివరకి న్యాయ స్థానం కూడా అన్ని వివరాలు మరొక్క సారి పరిశీలించి తమ అభిప్రాయం వెలిబుచ్చిన సంగతి, తానా బోర్డ్ ఎన్నికల తీర్పు ని ఆమోదించిన సంగతి అందరికి తెలిసిందే.

ఎన్నికల లో గెలిచిన అభ్యర్థులు అందరూ తమ పదవులు స్వీకరించి, బాధ్యతలు చేపట్టిన తరువాత శనివారం, 23 మార్చ్ 2024 సాయత్రం వాషింగ్టన్ డీసీ లో ఒక విజయోత్సవ సభ నిర్వహించారు. నగరం లోని తానా సభ్యులు, శ్రేయోభిలాషులు అందరూ వచ్చిన ఈ వేడుక దాదాపు 600 మంది తో ఘనంగా జరిగింది. అన్ని నగరాల నుంచి Dr. నరేన్ కొడాలి టీమ్ లో గెలిచిన వారు, శ్రేయోభిలాషులు వచ్చిన ఈ వేడుకలో నరేన్ కొడాలి విజేతలు అయిన అందరినీ స్టేజ్ మీదకు తనకు మద్దతు గా పనిచేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ వేడుకలో Dr. నరేన్ కొడాలి తన ప్రసంగం లో గత రెండు సంవత్సరాలుగా తనను అధ్యక్ష పదవికి చేరకుం డా ప్రత్యర్థి వర్గం అనేక బాధలు పెట్టిందని, కోర్టు చుట్టూ తిప్పిందని, వ్యక్తి గత దూషణలు, ఆరోపణలు చేసిందని, కేవలం తానా సంస్థ మీద అభిమానంతో తాను, తన కుటుంబం నిలబడిందని తెలిపారు. ఇంకా ఇబ్బందులు పెడితే సహించేది లేదని హెచ్చరించారు. తానా ప్రతిష్ట ను మరింత పెంచేలా తెలుగు కమ్యూనిటీ కి సేవ చేస్తామని తెలిపారు. ఈ వేడుకకు శ్రీనివాస్ లావు, రవి పొట్లూరి, రాజ కసుకుర్తి, వెంకట్ కోగంటి, సునీల్ పంత్ర, లోకేష్ కొణిదెల, నాగా పంచుమర్తి, టాగోర్ మలినేని, సతీష్ కొమ్మన, ఎందురి శ్రీనివాస్, రామ్ అల్లు , వెంకట్ అడుసుమిల్లి, కె పి సొంపల్లీ, నీలిమ మన్నే, సతీష్ చింత, వెంకట్ సింగు, సురేష్ పాటిబండ్ల మరి కొందరు విజేతలు వచ్చారు. అలాగే తానా పెద్దలు జయరామ్ కోమటి, సతీష్ వేమన, శ్రీనివాస్ గోగినేని, ప్రసాద్ నల్లూరి తదితరులు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అనిల్ ఉప్పలపాటి, సాయి బొల్లినేని, సతీష్ చింత, జనార్ధన్ నిమ్మలపూడి, త్రిలోక్ కంతేటి, సుధీర్ కొమ్మి, రాజేష్ కాసరనేని మరియు వర్జీనియా నరేన్ కొడాలి మిత్ర బృందం ఈ కార్యక్రమాన్ని సమన్వయ పరిచారు.



# టీటీఏ హోలీ వేడుకలు

తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టీటీఏ) ఆధ్వర్యంలో నార్త్ కరొలినాలో హోలీ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఈ వేడుకల్లో వెయ్యి మందికిపైగా ఔత్సాహికులు పాల్గొని హోలీ జరుపుకున్నారు. తెలంగాణ సంప్రదాయాలను పరిరక్షించడం కోసం కృషి చేసే టీటీఏ.. రెడ్డి క్రీక్ పార్క్‌లో ఈ వేడుకలు నిర్వహించింది. ఉచితంగా ఆర్గానిక్ రంగులు అందజేయడంతోపాటు ఉత్సాహవంతమైన సంగీతంతో విచ్చేసిన వారందర్నీ నిర్వాహకులు అలరించారు. ఈ సందర్భంగా టీటీఏ అడ్వైజరీ లీడర్లయిన ఫౌండర్ పైళ్ల మల్లారెడ్డి, ప్రెసిడెంట్ వంశీ రెడ్డి వంటి అడ్వైజరీ లీడర్లకు టీటీఏ ప్రెసిడెంట్ ఎలెక్ట్ నవీన్ మల్లిపెద్ది హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే కార్యక్రమాన్ని ఇంత విజయవంతంగా నిర్వహించిన షార్లట్ బృందానికి అభినందనతలు అందజేశారు. ప్రత్యేకించి షార్లట్ రీజనల్ వైస్ ప్రెసిడెంట్లు, మహిళా బృందాల కృషిని కొనియాడారు. తమకు ఎంతో సహకారం అందించిన టీటీఏ అన్ని టీంల సభ్యులు, వాలంటీర్లకు టీటీఏ షార్లట్ బృందం కృతజ్ఞతలు తెలిపింది.


# మన ప్రాచీన భారతీయ సాహిత్యం.. విజ్ఞానశాస్త్ర వికాసానికి మూలం - తానా ప్రపంచసాహిత్యవేదిక విజయవంతం




తానా ప్రపంచసాహిత్యవేదిక నిర్వహణలో మన ప్రాచీన భారతీయ సాహిత్యం ఆధునిక విశ్వ విజ్ఞానశాస్త్ర వికాసానికి మూలం' సదస్సు విజయవంతమైంది. తానా సాహిత్య విభాగం 'తానా ప్రపంచసాహిత్యవేదిక' ఆధ్వర్యంలో ప్రతి నెలా ఆఖరి ఆదివారం నిర్వహిస్తున్న అంతర్జాతీయ అంతర్జాల దృశ్యసమావేశంలో భాగంగా ఆదివారం నిర్వహించిన 66 వ సాహిత్య సమావేశం: మన ప్రాచీన భారతీయ సాహిత్యం – ఆధునిక విశ్వ విజ్ఞానశాస్త్ర వికాసానికి మూలం' అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమం ఘనంగా, విజ్ఞానదాయకంగా జరిగింది. తానా ప్రపంచసాహిత్య వేదిక సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ విజ్ఞానశాస్త్రంలో విశేష ప్రతిభ కనబరుస్తున్న ప్రముఖులు పాల్గొంటున్న ఈ కార్యక్రమం చాలా ప్రత్యేకం అంటూ, అతిథులందరినీ ఆహ్వానిస్తూ సభను ప్రారంభించారు. తానా ప్రపంచసాహిత్యవేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ .. "ఎన్నో వేల సంవత్సారల క్రితమే ఖగోళశాస్త్రం, గణితశాస్త్రం, విజ్ఞానశాస్త్రం, ఆయుర్వేదశాస్త్రం, వృక్షశాస్త్రం, శిల్పశాస్త్రం, శబ్దశాస్త్రం, కాలశాస్త్రం లాంటి అనేక శాస్త్రాలకు పుట్టినిల్లు అఖండ భారతదేశం. ఎంతోమంది వీరులకు, శూరులకు, శాస్త్రవేత్తలకు, పండితులకు నిలయమై, నలంద, తక్షశిలల లాంటి విశ్వవిద్యాలయాలతో ప్రపంచ దృష్టిని ఆకర్షించి ఒక గొప్ప విజ్ఞానగనిగా విరాజిల్లిన ఘనచరిత్ర కల్గిన భారత మూలాలపై ఇంకా ఎంతో పరిశోధన జరుగవలసి ఉంది అన్నారు".

ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) పూర్వ సంచాలకులు, చంద్రయాన్–3 కీలక శాస్త్రవేత్త అయిన డా. జోశ్యుల అచ్యుత కమలాకర్ తన ప్రసంగంలో ఇప్పటివరకు ఇస్రో సాగించిన ప్రయోగాలు, సాధించిన విజయాలు, గత సంవత్సరం ప్రపంచంలోనే మొదటిసారిగా చంద్రుని దక్షిణ ధ్రువంపై దిగిన మొదటి దేశంగా భారత్ ఉండడం, చంద్రునిపై నీరు ఉన్నదని మొదటిసారిగా కనుగొన్న దేశం భారతదేశం కావడం, అతి తక్కువ వ్యయంతో, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అంతరిక్ష పరిశోధనలలో ప్రపంచంలోనే మొదటి 5 దేశాలలో ఒకటిగా భారతదేశం ఉండగల్గడం ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం అన్నారు. 30 నిమిషాలకు పైగా సాగిన తన పవర్ పాయింట్ ప్రజంటేషన్లో ఇస్రో త్వరలో చేపట్టబోయే అనేక ప్రయోగాలతో సహా ఎన్నో ఆసక్తికరమైన విషయాలను పంచుకుని అందర్నీ ఆకర్షించారు.

# ఎపి ఎన్నికలు...ఎన్నారైలతో లోకేష్ మీటింగ్




ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు అందరికీ కీలకమైనవని, ఈ ఎన్నికల్లో ఎన్నారైలు బాధ్యతగా భావించి తెలుగుదేశం పార్టీ గెలుపు రాష్ట్రానికి ఎంత అవసరమో తెలియజేసి పార్టీని గెలిపించాలని టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అన్నారు. ప్రవాస తెలుగువారితో ఆయన జూమ్ కాల్‌లో మాట్లాడారు. 'ఎన్నికల సమయంలో ఎన్నారైలు అందరూ భారతదేశం ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలి. 2019 ఎన్నికల తర్వాత ఆంధ్ర రాష్ట్రం ఎన్నో కష్టాలు ఎదుర్కొంది. అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి ఉపయోగపడే ఒక పనీ జగన్ చేయలేదు. అభివృద్ధి లేని పాలన ఈ ఐదేళ్లలో అందరూ చూశారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఆయన పాలన ఉంది. ప్రపంచంలో ఎక్కడికెళ్లినా ఆంధ్రా ప్రజలకు ఒక గుర్తింపు ఉండేది. బటన్ నొక్కడం ఒక్కటే ముఖ్యమంత్రి బాధ్యత కాదు, అభివృద్ధి కూడా చేయాలి. విద్య, వైద్యం, ఉపాధి కల్పన అన్నింట్లోనూ ఏపీ వెనుకబడి ఉంది. పక్క రాష్ట్రం నుంచి రావడానికి కనీసం రోడ్లు కూడా సరిగ్గా లేవు. విద్యుత్ కోతల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పరిశ్రమలు రాలేదు. ప్రభుత్వం చేసిన అప్పులు ప్రజలకు భారంగా మారుతున్నాయి. గత 5 సంవత్సరాల పరిపాలన ఎంతో విధ్వంసకరంగా ఉంది. చేయని తప్పుకి చంద్రబాబునాయుడుగారిని 53 రోజులు జైలులో బంధించారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతిసారి ఎన్నారైలు స్పందించి, అండగా నిలిచారు. ఇన్‌ఫ్లూయెన్సర్స్‌తో చర్చించి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలి. ఎవరి నియోజకవర్గంలో వారు బాధ్యతలు తీసుకొని విధులను నిర్వహించాలి. రాబోయే 40 రోజులు పార్టీకి ఎంతో కీలకం. ఎన్నారైల కోసం గతంలో ఎపిఎన్ఆర్‌టీని స్థాపించి దాని ద్వారా ఎన్నో రకాల సేవలను, ఆస్తి వివాదాల పరిష్కారం, ఫ్యామిలీ కేర్, తితిదే దర్శనం టికెట్లు వంటి ఎన్నో సేవలు విజయవంతంగా అందించాం. తెదేపా అధికారంలోకి వచ్చాక మరిన్ని ఉపయోగపడే కార్యక్రమాలను చేపడతాం' అని లోకేష్ హామీ ఇచ్చారు. ఎన్నారై తెదేపా అధ్యక్షుడు డా.రవి వేమూరుతో పాటు దాదాపు వెయ్యి మంది వరకు ఈ జూమ్ కాల్‌లో పాల్గొన్నారు. గల్ఫ్ ఎన్నారై తెదేపా అధ్యక్షుడు రావి రాధాకృష్ణ ఈ జూమ్ కాల్‌కు సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ జూమ్ కాల్‌లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ ఎన్నారై అభిమానులు పార్టీ విజయం కోసం తమవంతుగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.



# లండన్‌లో అంగరంగ వైభవంగా శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం ప్రారంభోత్సవం

తిరుమలలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం నిత్యం వేలాది మంది వస్తుంటారు. గంటల తరబడి క్యూలైన్లలో బారులు తీరి దర్శించుకుంటారు. ఇక తిరుమల రాలేని భక్తుల కోసం టీటీడీ అనేక ప్రాంతాల్లో వేకంటేశ్వరస్వామి ఆలయాలు నిర్మిస్తోంది. తాజాగా లండన్‌లో నూ ఆ ఏడుకొండలవాడి ఆలయం ఇటీవల నిర్మించారు. ఆలయ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు.
లండన్‌లో శ్రీవేకంటేశ్వర(బాలాజీ) టెంపుల్ అండ్ కల్చరల్ సెంటర్(ఎస్‌వీబీటీసీసీ) 2019లో ఏర్పడిన స్వచ్ఛంద సంస్థ. ఈ సంస్థ ఆధ్వర్యంలోనే లండన్‌లోని బ్రాక్నెల్‌లో కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించారు. ఆలయ నిర్మాణం పూర్తి కావడంతో పురాతన హిందూ గ్రంథాలు, శిల్ప స్థాపత్య శాస్త్రాలను అనుసరించి శుభకార్యక్రమాలు నిర్వహించారు. ప్రధాన అర్చకుడు శ్రీనివాసశర్మ, ఇతర అర్చకుల సారథ్యంలో శ్రీవేకంటేశ్వరస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవారి ప్రాణ ప్రతిష్ట నిర్వహించారు. లండన్‌లో నిర్మించిన అతిపెద్ద వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించాలన్న విస్తృత ఆశయానికి ఇది మైలురాయిగా నిలిచిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# స్వరలయ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఘనంగా త్యాగరాజ ఆరాధనోత్సవాలు




సింగపూర్‌లో స్వరలయ ఆర్ట్స్ ఆధ్వర్యంలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సంగీత సాగరంలో ఓలలాడి, రామభక్తిలో మునిగి తేలారు. యడవల్లి శేష కుమారి, సౌభాగ్య లక్ష్మి, షర్మిల, సౌమ్య, కిరిటి, శేషశ్రీ తదితరులు ఘన రాగ పంచరత్న కీర్తనలు ఆలపించారు. యడవల్లి శ్రీ విద్య తెర తీయగ రాధా అనే కీర్తనతో స్వామిని కొలువగా, ఆరగింపవే అనే భక్తి నైవేద్యాలతో, పతికి మంగళ హారతీరే అంటూ మంగళ హారతులతో ఆహుతులు త్యాగరాజ స్వామి ఆరాధనలను మిక్కిలి భక్తి ప్రపత్తులతో జరుపుకున్నారు. అనంతరం స్వరలయ ఆర్ట్స్, సింగపూర్ వ్యవస్థాపక అధ్యక్షులు శేష కుమారి గాయకులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సింగపూర్‌లో నివసించే తెలుగు గాయనీ గాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డితో గల్ఫ్ జెఏసీ బృందం భేటీ

గల్ఫ్ దేశాలలో మృతి చెందిన వలస కార్మికుల (ఎన్నారై) కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లింపు లను ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి తెలంగాణ గల్ఫ్ కార్మికుల ఐక్య కార్యాచరణ సమితి (గల్ఫ్ జెఏసి) బృందం కృతజ్ఞతలు తెలిపింది. గల్ఫ్ హామీల అమలుకు ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే శ్రీకారం చుట్టడం అభినందనీయమని ఎన్నారైలు అన్నారు. బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ ఆధ్వర్యంలో టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ డా. బీఎం వినోద్ కుమార్, గల్ఫ్ జేఏసీ చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్, ఖతర్ ఎన్నారై దాసరిపల్లి మిథిల, టీపీసీసీ ఎన్నారై సెల్ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ప్రవాసీ మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు స్వదేశ్ పరికిపండ్ల, గల్ఫ్ వలసల విశ్లేషకులు మంద భీంరెడ్డి సీఎం రేవంత్ రెడ్డి కలిసారు.

# ఆటా మహాసభలను విజయవంతం చేయండి...

## రాలేలో విజయవంతమైన ఆటా ఫండ్ రైజింగ్, బోర్డ్ సమావేశాలు




అమెరికాలోని రాలే నగరంలో చుట్టుపక్కల అనేక వివాహాలు, గృహప్రవేశాలు మరియు ఇతర కార్యక్రమాలు ఉన్నప్పటికీ, ఈ నగరంలో నిర్వహించిన ఆటా కన్వెన్షన్ ఫండ్ రైజింగ్, బోర్డ్ సమావేశాలు ఇతర కార్యక్రమాలు విజయవంతమయ్యాయి. జూన్ 7 నుండి 9 వరకు అట్లాంటాలో 18వ ఆటా కన్వెన్షన్ మరియు యూత్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న నేపథ్యంలో అమెరికా అంతటా ఆటా నిర్వహిస్తున్న కన్వెన్షన్ కిక్ ఆఫ్ ఈవెంట్స్‌లలో భాగంగా రాలీలో నిర్వహించిన ఫండ్ రైజింగ్ సమావేశం మినీ కన్వెన్షన్‌ని తలపించాయి. మార్చి 15న ఎంబసీ సూట్స్ ఎట్ హిల్టన్ హోటల్‌లో వేరే ఊర్ల నుంచి వచ్చిన అతిథులకు రాలీ ఆటా బృందం అందించిన సాదర స్వాగతంతో ఇదంతా ప్రారంభమైంది. వారి ప్రత్యేక ఆత్మీయ ఆహ్వానం పలువురిని ఆకట్టుకుంది. 1500 మందికి పైగా ప్రజలు ఆటా బోర్డు మీటింగ్, వధూవరుల పరిచయ వేదిక, కిక్ ఆఫ్ మీటింగ్ మరియు హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ తరగతులు హాజరయ్యారు. మార్చి 16వ తేదీ ఉదయం 8 గంటల కల్లా ఆటా ఎగ్జిక్యూటివ్ కమిటీ, అడ్వైజరీ బోర్డ్, బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు, గత నాయకత్వం మరియు పలువురు సభ్యులు సమావేశానికి సంసిద్ధంగా ఉండటం శ్లాఘనీయం. అల్పాహారం తర్వాత ఆటా బోర్డు సమావేశం ప్రారంభమైంది. ఇక్కడ అనేక పోర్ట్‌ఫోలియోలలో పురోగతి మరియు అమెరికా, భారతదేశాలలో జరుగుతున్న వివిధ ప్రాజెక్టుల గురించి వివరంగా చర్చించబడింది. ఆటా టీం మరియు సభ్యులు లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు సవివరంగా సమాధానాలు ఇచ్చారు. కాంటినెంటల్ లంచ్ తర్వాత, అన్ని రాష్ట్రాల ప్రాంతీయ బృందాలు వారి ప్రస్తుత పనులు, వాటి దశ దిశ వివరించారు.

కాన్ఫరెన్స్ కమిటీలు తమ కార్యకలాపాల గురించి విశదీకరించారు. అనేక ఓపెన్ డోర్ చర్చలు కూడా జరిగాయి, ఉదయం జరిగిన వధూవరుల పరిచయ వేదిక ద్వారా పలువురు కలుసుకోవడం, వివరాలు ఇచ్చి పుచ్చుకోవడం వంటి వాటి ద్వారా ఆటా వారికి ఎంతో సామాజిక బాధ్యత ఉందన్న విషయం అవగతమవుతుంది. విచ్చేసిన వారి అంచనాలను మించి ఉండేలా కార్యక్రమాలు చేయడానికి రాలీ బృందం మొత్తం బహు కృషి చేసింది. వారి మర్యాదలను, ఏర్పాట్లను అందరూ మెచ్చుకున్నారు.

ఈ బృందంలో ఆటా అధ్యక్షురాలు మధు బొమ్మినేని, నేషనల్ కోఆర్డినేటర్ సాయి సుదిని, ఆర్‌వి పవన్ నోముల, ఆర్‌డీ హరీశ్ కుందూరు, మెంబర్‌షిప్ ఛైర్ రేవంత్ రెడ్డి, అమెరికా భారతి కో–ఛైర్ మురళీ నాగలూరి, ఆర్‌సీలు వీరేందర్ బొక్కా, కిరణ్ వెన్నెవెల్లి, స్టాండింగ్ కమిటీ అనిత యడవల్లి, శృతి చామల, రూప కర్నే, సరళ పేరూరి, నిహారిక నవల్గ, అజయ్ మద్ది, రమేష్ నల్లవుల, కమల్ పాములపాటి, ధీరజ్ మాదాడి, కిషోర్ పెంటి, సందీప్ రెడ్డి దగ్గుల, శివ గిరెడ్డి మరియు రాజు కూరపాటి ఉన్నారు.

సాయంత్రం కిక్ ఆఫ్ కార్యక్రమం రాయల్ బ్యాంక్వెట్ హాల్ లో ప్రార్థనా గేయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు మరియు నృత్యాలతో హోరెత్తింది. హాజరైనవారు కన్వెన్షన్ కోర్ టీమ్, గత, స్థానిక మరియు జాతీయ నాయకత్వం నుండి కన్వెన్షన్ యొక్క వివిధ వివరాలు తెలుసుకున్నారు. నిధుల సేకరణ పై అనుకున్న దానికంటే చాలా మంచి స్పందన వచ్చింది, హామీలు 300 వేలు మించడం శుభపరిణామం. సమావేశంలో ముందుకు వచ్చి సహకరించిన స్పాన్సర్లందరికీ ధన్యవాదాలు. ఇలాంటివి భవిష్యత్తు తరాలకు మన సంస్కృతి, సాంప్రదాయాలను మరింత చేరువ చేయడానికి దోహద పడతాయి. కన్వెన్షన్ కోర్ కమిటీ కన్వీనర్ కిరణ్ పాశం, ప్రెసిడెంట్ మధు బొమ్మినేని, కోఆర్డినేటర్ శ్రీధర్ తిరుపతి, డైరెక్టర్ అనిల్ బొద్దిరెడ్డి, నేషనల్ కోఆర్డినేటర్ సాయి సుదిని, కో–కన్వీనర్ ప్రశాంతి ఆసిరెడ్డి, కో–ఆర్డినేటర్ ప్రశీల్ గూకంటి, కో–డైరెక్టర్ శ్రీనివాస్ శ్రీరామ లు అందరితో కలియతిరిగి, ముచ్చటించి వివరాలు అందించారు.

## ఏపి, తెలంగాణలో ప్రముఖులకు ఆటా ఆహ్వానం







ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆటా కన్వెన్షన్ ఆహ్వాన పత్రాన్ని ఆటా ప్రతినిధులు అందించారు. ఆటా అధ్యక్షురాలు మధు బొమ్మినేని ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రత్యేకంగా కలిసి ఆహ్వానించారు. అందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి అమెరికాలో వున్న తెలుగు వాళ్ళను కలవడానికి తప్పకుండా వస్తామని వారికి హామీ ఇచ్చారు. ఇక సీఎం జగన్ మోహన్ రెడ్డి గారిని కలిసిన వారిలో కాన్ఫరెన్స్ కన్వీనర్ కిరణ్ రెడ్డి పాశం, మాజీ ప్రెసిడెంట్ కరుణాకర్ ఆసిరెడ్డి, కో ఆర్డినేటర్ వశిష్ఠ్ రెడ్డి తదితరులు వున్నారు.

అలాగే తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రముఖ నటుడు బాలకృష్ణలను కూడా ఆటా అధ్యక్షురాలు బొమ్మినేని మధు ఆధ్వర్యంలోని బృందం ఆహ్వానం అందజేసింది. ఈ ఏడాది జూన్ 7, 8, 9 తేదీలలో అమెరికాలోని అట్లాంటాలో ఆటా తెలుగు కన్వెన్షన్ భారీ ఎత్తున జరగనుంది. ఈ వేడుకలను అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.


From the House of RADHEY Group
HYDERABAD'S FIRST
KID-VENTURE HOMES
RADHEY
skye
2, 3 & 3.5 BHKs
With 1,50,000 Sft Stilt - Amenities
10 Acres
7 Towers
1419 Units
1325 to 2610 Sft
9513 08 08 08
WHERE THE
LUXURIOUS MELODY OF
LIFE BEGINS
RAAGA
4 & 5 BHK Signature Villas
With 50,000 Sft Luxurious Clubhouse
28 Acres
292 Villas
220-800 Sqyds
3756 to 6500 Sft
9100 76 76 76
RADHEY
Office Address: Radhey Constructions India Pvt Ltd
VELIMELA, KOLLUR

# NATS నాట్స్ తెలుగువేడుకలు విజయవంతం






ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాట్స్ తెలుగువేడుకలు డల్లాస్ నగరంలో అంగరంగ వైభవంగా జరిగాయి. వేడుకలకు డల్లాస్‌లో ఉండే తెలుగువారు పది వేల మందికి పైగా విచ్చేశారు. తెలుగు ఆట, పాటలతో ఆద్యంతం వినోద భరితంగా సాగిన తెలుగు వేడుకలు డల్లాస్‌లో తెలుగువారికి మధురానుభూతులను పంచాయి. ప్రముఖ సినీ గాయకుడు కార్తీక్ పాటల ప్రవాహంలో తెలుగు ప్రజలు తడిసి ముద్దయ్యారు. కార్తీక్ పాటకు లేచి మరీ చిందులేస్తూ వారిలో ఉత్సాహాన్ని ప్రదర్శించారు.

ఇదే తెలుగు వేడుకల వేదికపై ప్రముఖ నటుడు నట కిరీటి రాజేంద్ర ప్రసాద్‌కు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించింది. దీంతో పాటు ప్రముఖ కవి కరుణ శ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రికి కూడా లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రకటించి దానిని వారి కుటుంబ సభ్యులకు అందించింది. స్థానిక శ్రీచక్ర కళా నిలయం, రాగమయూరి స్కూల్ ఆఫ్ డ్యాన్స్ శాస్త్రీయ నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఐక్య బ్యాండ్, తాళం పర్లె %డ% పాయిల్ ఆన్ లైన్ వారి డప్పు నృత్యం, మధురాజ్ డ్యాన్స్ గ్రూపు తెలుగుపాటలకు డ్యాన్స్ వేసి ప్రేక్షకుల్లో జోష్‌ని నింపారు. రోబో గణేశన్ ప్రదర్శన కూడా అందరిని అలరించింది. హీరోయిన్ కాథరీన్ ట్రెసా , హీరో, హాస్య నటుడు శ్రీనివాస రెడ్డి, హీరో సత్యం రాజేష్ ల ప్రత్యేక సంభాషణ, ప్రముఖ వ్యాఖ్యాత, సినీ నటి ఉదయభాను ల వ్యాఖ్యానం అందరినీ ఆకట్టుకున్నాయి.




మహిళా సాధికారత, వ్యాపార సదస్సులు, సాహిత్య కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాస సదస్సులు, సినీ తారలతో ఇష్టాగోష్టి వంటి కార్యక్రమాలు అందరి ప్రశంసలు అందుకున్నాయి. డల్లాస్ తెలుగు వేడుకల వేదికపై నాట్స్ స్టూడెంట్స్ స్కాలర్ షిప్‌లను అందించారు. ఈసందర్భంగా డా. మధు కొర్రపాటి, డా. సుధీర్ .సి. అట్లూరి, శ్రీనివాస్ గుత్తికొండ, డా. వెంకట్ ఆలపాటి, మురళీ మేడిచెర్ల, ఆనంద్ కూచిభొట్ల, మైత్రేయి ఎడ్లపల్లి లకు కమ్యూనిటీ సర్వీస్ అవార్డ్లను, కే.ఎస్. లక్ష్మణరావు (%వీ.నా.జ%), వీరమ్మ మాదల, రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఉత్తమ సేవా పురస్కారాలను కూడా అందించింది.

నాట్స్ డల్లాస్ తెలుగు వేడుకలను అద్భుతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్కరిని నాట్స్ డల్లాస్ తెలుగు వేడుకల కన్వీనర్ రాజేంద్ర మాదాల అభినందించారు.. సమిష్టి కృషి వల్లే వేడుకలను విజయవంతం చేశామని తెలిపారు. నాట్స్ డల్లాస్ తెలుగు వేడుకల్లో నాట్స్ నాయకులు, వాలంటీర్లు చక్కటి సమన్వయంతో పనిచేశారని నాట్స్ అధ్యక్షుడు బాపయ్య చౌదరి(బాపు)నూతి ప్రశంసించారు. డల్లాస్‌లో నాట్స్ ఏ కార్యక్రమం చేపట్టినా తెలుగు ప్రజలు, స్పాన్సర్స్ ఆ కార్యక్రమాలకు ఇస్తున్న మద్దతు, ఆదరణ మరువలేనిదన్నారు. డల్లాస్ నాట్స్ తెలుగు వేడుకలను దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి నాట్స్ బోర్డ్ ఛైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు




ముస్లింలకు రంజాన మాసం పవిత్రమైంది. గల్ఫ్ దేశాలలోని ప్రవాసీయులు ఇఫ్తార్ విందుల సందడి ఎక్కువైంది. ఇఫ్తార్ అనేది పూర్తిగా ఇస్లామిక్ సంప్రదాయమైనప్పటికి గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న ప్రవాసీ భారతీయ ముస్లిమేతరులు కూడా ఇఫ్తార్ విందులో క్రియా శీలకంగా పాల్గొంటూ వసుధైక కుటుంబాన్ని ప్రతిబింబించడం జరుగుతుంది. మలయాళీలు బహిరంగ ప్రదేశాలలో వేలాది మందికి ఇఫ్తార్ విందు భోజనం ఏర్పాట్లు చేస్తుండగా తెలుగు ప్రవాసీ సంఘాలు ఇప్పుడిప్పుడే ఈ దిశగా ముందడుగు వేస్తున్నాయి. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కువైత్, ఒమాన్, ఖతర్ దేశాలలో ఇఫ్తార్ విందులను వివిధ తెలుగు ప్రవాసీ సంఘాలు జోరుగా నిర్వహిస్తున్నాయి.

సౌదీ అరేబియా విశాల భౌగోళిక వైశాల్యం దృష్ట్యా విభిన్న నగరాలలో ప్రతి రోజు ఏదో ఒక చోట ఇఫ్తార్ విందును



ఏర్పాటు చేస్తున్నారు. పెద్ద దేశంలో పెద్ద ప్రవాసీ సంఘమైన సాటా (సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్) ఎర్ర సముద్ర తీరంలోని తబూక్ నుండి ఇటు అరేబియా సముద్ర తీరం అల్ ఖోబర్ వరకు అన్ని ప్రముఖ నగరాలలో ఇఫ్తార్ విందును నిర్వహించగా అందులో హిందువులు క్రియాశీలక పాత్ర వహించడం విశేషం. అల్ ఖోబర్‌లో జరిగిన ఇఫ్తార్ విందును కిశోర్, తేజ, గౌరిశంకర్, మక్బూద్, సాదిఖ్‌లతో కూడిన సాటా బృందం నిర్వహించింది. భోజన ఏర్పాట్లను తారక్, శ్రీనివాస్ కొర్రయిలు పర్యవేక్షించారు. ఇఫ్తార్ ఏర్పాట్లను మహిళా మూర్తులయిన భారతీ, ప్రవీణ, సౌజన్య, కుసుమ, కుసుమ రామరాజు, వర్షిత, సంధ్య భారత్, బిందు సురేశ్, శశీ జగన్, సంతోషినిలు సమన్వయం చేయగా దివ్య పవన్, విజయ కిషోర్, రఫియా మసూద్, సఫియా సుజాలు కూడా తమ వంతు తోడ్పాటునందించారు. అన్ని రకాల పండుగలను, ప్రముఖ ధార్మికాచారాలను పాటించడం ద్వారా సాటా అందరికీ సమగౌరవం ఇస్తుందని సాటా అధ్యక్షులు మల్లేశన్, ఈశాన్య ప్రాంత శాఖ అధ్యక్షుడు తేజలు తెలిపారు.





# తెలంగాణ కల్చరల్ సొసైటీ, సింగపూర్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు

తెలంగాణ కల్చరల్ సొసైటీ, సింగపూర్ (TCSS) ఆధ్వర్యంలో క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు ఇక్కడి సెంగ్ కాంగ్ లోని శ్రీ అరుళ్మొగు వేలు మురుగన్ జ్ఞానమునీశ్వర్ ఆలయంలో ఏప్రిల్ 9 న ఎంతో ఘనంగా జరిగాయి. శ్రీ క్రోధి నామ సంవత్సరం లో అందరికి మంచి జరగాలని ఉగాది పర్వదినాన సొసైటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. వేడుకల్లో బాగంగా శ్రీ పేరి కృష్ణ శర్మ గారు పంచాంగ శ్రవణం చేశారు. ఆ తరువాత సింగపూర్ స్థానిక కాలమాన ప్రకారం ప్రత్యేకంగా వ్రాయించిన గంటల పంచాంగాన్ని సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ గంటల పంచాంగాన్ని ప్రముఖ జ్యోతిష పండితులు మరియు పంచాంగ కర్తలు శ్రీ కప్పగన్తు సుబ్బరామ సోమయాజులు మరియు శ్రీ మార్తి శివరామ యజ్ఞనారాయణ శర్మ గార్లు సిద్ధం చేయడం జరిగింది. ఈ వేడుకల్లో సుమారు 500 వరకు ప్రవాస తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వాసులతో పాటు ఇతర రాష్ట్రాల వారు పాల్గొన్నారు. వేడుకల్లో పాల్గొన్న వారందరికి సాంప్రదాయ ఉగాది పచ్చడి మరియు పులిహోర మొదలగు ప్రసాదం పంపిణి చేయడం జరిగింది. ఎలాంటి లాభాపేక్ష లేకుండా తెలంగాణ కల్చరల్ సొసైటీ వారు చేస్తున్న కార్యక్రమాలు స్ఫూర్తి దాయకం అని వేడుకల్లో పాల్గొన్న భక్తులు కొనియాడారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా నంగునూరి సౌజన్య, జూలూరు పద్మజ, మాదారపు సౌజన్య, దీప నల్లా మరియు బసిక అనిత రెడ్డి, వ్యవరించారు. ఉగాది వేడుకలు విజయవంతంగా జరుగుటకు మరియు ప్రసాదానికి సహాయం అందించిన దాత లకు, స్పాన్సర్స్ కు మరియు సంబరాల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి TCSS అధ్యక్షులు గడప రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి బసిక ప్రశాంత్ కుమార్ మరియు కోశాధికారి జూలూరి సంతోష్ కుమార్, సొసైటీ ఉపాధ్యక్షులు దుర్గ ప్రసాద్, భాస్కర్ గుప్త నల్ల, గోనె నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు మిర్యాల సునీత రెడ్డి, సంస్థాగత కార్యదర్శి, కాసర్ల శ్రీనివాస రావు, ప్రాంతీయ కార్యదర్శులు బొందుగుల రాము, నంగునూరి వెంకట రమణ, నడికట్ల భాస్కర్, రవి కృష్ణ విజాపూర్ మరియు కార్యవర్గ సభ్యులు కార్యవర్గ సభ్యులు రోజా రమణి, రాధికా రెడ్డి నల్లా, శివ ప్రసాద్ ఆవుల, పెరుకు శివ రామ్ ప్రసాద్, రవి చైతన్య మైసా, భాస్కర్ రావు, సంతోష్ వర్మ మాదారపు, శశిధర్ రెడ్డి, విజయ మోహన్ వెంగళ, ప్రవీణ్ మామిడాల, సతీష్ పెసరు, మణికంఠ రెడ్డి మొదలగు వారు భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# మోడీ మరోసారి గెలవాలని అమెరికాలో బీజేపీ ర్యాలీ



త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో నరేంద్రమోడీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి మరోసారి విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ అమెరికాలోని బీజేపీ ఓవర్సీస్ ఫ్రెండ్స్ 20 వేర్వేరు అమెరికన్ నగరాల్లో కార్ ర్యాలీలు నిర్వహించారు.మోడీకి మూడోసారి అధికారం దక్కాలని మద్ధతు తెలియజేయడంతో పాటు బీజేపీకి 400 ప్లస్ సీట్లు ఇవ్వాలని భారత ప్రజలను వారు కోరారు. మోడీ నేతృత్వం లోని బీజేపీ, ఎన్డీయేలు 400 సీట్లు దాటేందుకు భారతీయ అమెరికన్ కమ్యూనిటీ చాలా ఉత్సాహంగా వుందన్నారు. బీజేపీ-అమెరికా అధ్యక్షుడు అడపా ప్రసాద్ మాట్లాడుతూ.లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డీఏ అబ్ కీ బార్ 400 పార్ సాధించాలని భారతీయ అమెరికన్లు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.భారతీయ అమెరికన్ కమ్యూనిటీలో ఇంతటి ఉత్సాహాన్ని తానెప్పుడూ చూడలేపదని పేర్కొన్నారు. కార్యదర్శి వాసుదేవ్ పటేల్ మాట్లాడుతూ అమెరికాలోని 20 నగరాల్లో సమన్వయంతో నిర్వహించిన కార్ ర్యాలీలో కమ్యూనిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు

# టీపీఏడీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

తెలంగాణ పీపుల్స్ అసోసియేషన్ ఆఫ్ డల్లాస్( టీపీఏడీ) ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా రక్తదాన శిబిరం, అన్నదాన శిబిరాలు నిర్వహిస్తామని వివరించారు. సేవా చేయాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. సమాజానికి మంచి చేయాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని వెల్లడించారు. గత 12 రక్తదాన శిబిరాలతో 1500 మంది ప్రాణాలను కాపాడామని టీపీఏడీ ప్రతినిధులు ప్రకటించారు. 11 రక్తదాన శిబిరాలతో వెయ్యి మంది ప్రాణాలను కాపాడామని దాంతో కార్టర్ బ్లడ్ కేర్ గుర్తించబడిందని వెల్లడించారు. టీపీఏడీ ఏర్పడినప్పటి నుంచి రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నాయి. గత మూడేళ్ల నుంచి ఏడాదికి రెండుసార్లు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇది 13వ రక్తదాన శిబిరం అని నిర్వహకులు తెలిపారు.



# బెర్లిన్‌లో ఘనంగా ఉగాది వేడుకలు

తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ జర్మనీ ఆధ్వర్యంలో బెర్లిన్‌లో ఉన్న శ్రీ గణేశ్ ఆలయంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. జర్మనీలో భారత రాయబారి పర్వతనేని హరీశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారన్నారు. అచ్చ తెలుగు సంప్రదాయంలో ఉత్సవాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించినట్టు చెప్పారు. ఉగాది ప్రాధాన్యతను తెలియజేసేలా, బెర్లిన్‌లోని తెలుగు ప్రవాసుల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసేలా ఈ కార్యక్రమం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 తెలుగు కుటుంబాలు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రఘు చలిగంటి, ఉపాధ్యక్షుడు వెంకట రమణ బోయినపల్లి, కార్యదర్శి అలేక్య బోగ, సాంస్కృ తిక కార్యదర్శులు శరత్‌రెడ్డి, యోగానంద్, కోశాధికారి బాలరాజ్ అందె, సోషల్ మీడియా కార్యదర్శులు నరేష్, నటేష్ గౌడ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## తైవాన్ తెలుగు సంఘం (టీటీఏ) ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు

తైవాన్ తెలుగు సంఘం (టీటీఏ) ఆధ్వర్యంలో తైవాన్‌లోని హ్సించు నగరంలో తెలుగు వారంతా కలిసి ఘనం గా ఉగాది వేడుకలను జరుపుకున్నారు. కుటుంబ సభ్యులు, కొత్త స్నేహితులతో ఉల్లాసంగా సాగిన ఈ కార్యక్ర మంలో సాంప్రదాయ ఉగాది పచ్చడితోపాటు నోరూరించే వంటకాలను నిర్వాహకులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. విభిన్నమైన ఆట పాటలతో కార్యక్రమం ఆసాంతం ఆకట్టుకుంది. ఇండియా తైపీ అసోసియేషన్ (ఐటీఏ) నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ సౌమిత్ రాజు, రోహిత్ ముఖ్య అతిథులుగా వ్యవహరించిన ఈ ఉగాది సంబరాల్లో తైవాన్ తెలుగు సంఘం కార్యవర్గ సభ్యులు మనోజ్ శ్రీరామోజు, సత్యం కామని, ఏడుకొండలు, రఘు పుటికం, రామ కృష్ణ వందవాసి, ముకేశ్ బాడిగినేని, శైలజ చౌదరి, నాగవిజయ గోగినేని, రాజు నాయిక్, యోగపాల్, నాగార్జున, నాగతేజ, చందు కాకర్ల, భారతీయులతో పాటు తైవాన్ దేశస్థులు, ఇతర దేశస్థులు కలిసి సుమారుగా 200 మంది ఈ ఉగాది వేడుకల్లో పాలు పంచుకున్నారు.

## తొలిసారిగా మిస్ యూనివర్స్ పోటీల్లో సౌదీ అరేబియా



సౌదీ అరేబియా దేశం తొలిసారిగా మిస్ యూనివర్స్ 2024 పోటీలలో పాల్గొనబోతున్నది. ఇన్నాళ్లూ సంప్రదా య నీడన ఉన్న ఇస్లాం దేశాల నుంచి తొలిసారిగా అధికారికంగా సౌదీ అరేబియా దేశం మిస్ యూనివర్స్ ప్రదర్శనలో భాగస్వామి కానుంది. 27 ఏండ్ల రూమీ అలఖ్తానీ ఆ దేశ ప్రతినిధిగా ఈ ప్రదర్శనలో తొలిసారిగా పాల్గొననున్నారు. రియాద్‌కు చెందిన రూమీకి గతంలో పలు ప్రపంచ ప్రదర్శనల్లో పాల్గొన్న అనుభ వం ఉంది. ఇటీవల మలేసియాలో జరిగిన మిసెస్ గ్లోబల్ ఆసియాన్‌లో ఆమె పాల్గొంది. మోడల్ రూమీ అల్కహ్తానీ అంతర్జాతీయ అందాల పోటీలో తమ దేశం తరపున తొలి అభ్యర్థిని కాబోతున్నానని వెల్లడించింది.



## విశ్వంభర...చిరుకు మరో హిట్ తెస్తుందా?

టాలీవుడ్‌లో సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన చిరంజీవి హిట్‌లు, ఫట్‌లతో కెరీర్‌ను కొనసాగిస్తున్నారు. తాజాగా విశ్వంభరతో మరోమారు ప్రేక్షకులను అలరించేందుకు వస్తున్నారు. వశిష్ట తెరకెక్కిస్తున్న విశ్వంభర షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఇప్పటికే ఈ చిత్ర ఫస్టాఫ్ షూటింగ్ అయిపోయింది. యువి క్రియేషన్స్ బ్యానర్ లో 200 కోట్ల భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న విశ్వంభర సినిమా కథ కథనం అంతా కూడా నెక్స్ట్ లెవెల్ ప్లానింగ్ తో వస్తున్నారు. తప్పకుండా మెగా ఫ్యాన్స్ అంతా కోరుకునే అన్ని అంశాలు ఉంటూనే ఆడియన్స్ ని సంభ్రమాశ్చర్యాలకు గురిచేసే కథాంశం తో విశ్వంభర వస్తుందని అంటున్నారు. ఇక ఈ సినిమా టార్గెట్ కూడా భారీగానే పెట్టుకున్నారని తెలుస్తుంది. చిరు సినిమాలు హిట్ అయితే తెలుగు రాష్ట్రాల్లోనే భారీ వసూళ్లను రాబడతాయి. అయితే విశ్వంభర సినిమా పాన్ ఇండియా రిలీజ్ చేస్తున్నారు. నేషనల్ వైడ్ గా సినీ ప్రేక్షకులను అలరించడానికి ఈ సినిమా వస్తుంది. అసలు సినిమా కోర్ కాన్సెప్ట్ ఏంటన్నది లీక్ అవ్వలేదు. చిరు మాత్రం ఈ సినిమాలో సూపర్ హీరో రేంజ్ లో కనిపిస్తారని తెలుస్తుంది. త్రిష హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు ఆస్కార్ విన్నర్ కీరవాణి సంగీతం అందిస్తున్నారు. మెగా 157 వ సినిమాగా వస్తున్న విశ్వంభర ఆశించిన స్థాయిలో ఉంటే మాత్రం సినిమా 500 కోట్లు రీచ్ అవ్వడం కష్టమేమి కాదని అంటున్నారు. అయితే రాజమౌళి తరహాలో ఈ సినిమాను కూడా పాన్ ఇండియా ఆడియన్స్ కు ఎక్కించాలనే ప్లానింగ్ లో ఉన్నారు మేకర్స్. మరి మెగా విశ్వంభర మెగా సెన్సేషన్ గా మారుతుందా లేదా అన్నది చూడాలి.

## మరిచిపోలేని పాత్రలు...మృణాల్ ఠాకూర్




టాలీవుడ్ ఎంట్రీ సీతారామంతో బ్లాక్ బస్టర్ అందుకున్న మృణాల్ ఠాకూర్ ఆ తర్వాత నటించిన హాయ్ నాన్న ఫర్వాలేదనిపించింది. తరువాత ఫ్యామిలీ స్టార్ తో వరుస విజయాలను అందుకుంటామన్న ఆమె అంచనా తలక్రిందులైంది. కాకపోతే ఆ సినిమా కలెక్షన్లను వసూలు చేయకపోయినప్పటికీ ఆమెకు పెద్దగా నష్టాన్ని అయితే తెచ్చిపెట్టలేదు. తనకు ఇప్పటివరకు నటించిన సినిమాల్లో సీతారామం గొప్పదని ఆమె చెబుతోంది. ఆ పాత్రలు లీనమైతేనే అవి ప్రేక్షకుల మనసును హత్తుకుంటాయి. మనం జీవించినట్లు ఉండాలి. 'సీతారామం'ను ప్రాణం పెట్టి చేశాను. అందుకే దానినుంచి ఇప్పటికీ బయటకు రాలేకపోతున్నానని అంటోంది. నేను అంత ఇష్టంగా చేశాను కాబట్టే ప్రేక్షకులు నన్ను సీతామహాలక్ష్మిగా ఇప్పటికీ గుర్తుంచుకున్నారు. ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో నన్ను తిరస్కరించిన వారికి కృతజ్ఞతలు చెప్పాలి. నటనకు పనికిరానని చెప్పారు కాబట్టే నాలో పట్టుదల పెరిగింది. ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకున్నా. నటీనటుల మధ్య పోటీ ఎప్పుడూ ఉండాలి. ఒకరికి పోటీగా ఉండడంలో తప్పేం లేదు' అని చెప్పారు. తాజాగా 'ఫ్యామిలీ స్టార్'లోని ఫొటోలను పంచుకున్న మృణాల్.. ఆ పాత్రకు వందశాతం న్యాయం చేశానన్నారు. 'తెరపై నేను చేసే ప్రతీ పాత్ర నా మనసులో ఎప్పటికీ గుర్తుంటుంది. ఇందులా మారడం కోసం చాలా కష్టపడ్డాను. క్యారెక్టర్‌ను అర్థం చేసుకోవడం మొదట సవాలుగా అనిపించింది. తర్వాత చాలా సులభమైంది' అన్నారు. కాగా ఫ్యామిలీ స్టార్ కొద్దిగా నిరాశ ఫలితాలను ఇచ్చినప్పటికీ రాబోయే సినిమాల్లో అయినా తన క్యారెక్టర్ మాస్ కు నచ్చేలా చూసుకుంటే బావుంటుందని విమర్శకులు సలహా ఇస్తున్నారు.


# WHY GACHIBOWLI?

ASBL LOFT

STARTING AT
₹1.86 Cr


## Hyd property market sees 11% increase in demand as per 2023 data




Growing IT hub in Gachibowli fuels employment growth, driving demand for residential housing.

## Property rates in Gachibowli show a significant rise recently, good for resale and rental opportunities






080 471 09111

https://asbl.in/loft TS RERA: P02400006761

'CHERRY-ON-THE-TOP'
AMENITIES

EVERYTHING AT YOUR DOORSTEP FOR MAXIMUM CONVENIENCE



ASBL LOFT



Co-Working Spaces
For an effortless WFH experience so that you never lack productivity again



Guest Experience
Grand arrival in the luxurious lobby, spacious banquet hall and exceptional guest rooms



Practical Amenities
To make daily chores easier, we have a supermarket, salon, ATM, locker facilities and many more such amenities



Scan for Website

080 471 09111
https://asbl.in/loft
TS RERA: P02400006761